నమస్తే తెలంగాణ
నిపుణ III Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీపరీక్షల ప్రత్యేకం
ఆదివారం 22 అక్టోబర్ 2023

| | | | |
|---|---|---|---|
| తెలుగులో తొలి జంట కవులు ఎవరు? | జనాశ్రయ చందో విచ్ఛిత్తి అనే గ్రంథాన్ని ఎవరు రాశారు? | ప్రబోధ చంద్రోదయం అనే గ్రంథాన్ని రాసింది ఎవరు? | కొల్లిపర శాసనాన్ని ఎవరు జారీ చేసింది? |
| నంది మల్లయ్య, ఘంట సింగన | గణస్వామి | నంది మల్లయ్య, ఘంట సింగన | మొదటి అరికేసరి |

# ఒక సమద్విబాహు త్రిభుజంలో గీయగల సౌష్ఠవ రేఖల సంఖ్య?

## రేఖాగణితం - Geometry

1. ఒక త్రిభుజం యొక్క బాహ్య కోణం $105^0$ మరియు దాని అంతరాభిముఖ కోణాలు 2:5 నిష్పత్తిలోనున్నచో ఆ త్రిభుజ కోణాలు (TET II -2016)
1) $30^0, 75^0, 75^0$ 2) $100^0, 50^0, 30^0$
3) $60^0, 45^0, 75^0$ 4) $50^0, 55^0, 55^0$

**సమాధానము :**
(1) $30^0, 75^0, 75^0$
బాహ్యకోణం = అంతరాభిముఖ కోణాలమొత్తం
మొదటికోణం $= \frac{2}{7} \times 150 = 30^0$
రెండవకోణం $= \frac{5}{7} \times 150 = 75^0$
మూడవకోణం $= 180^0 - (30^0 + 75^0)\, 75^0$

2. ABCలో DE||BC మరియు $\frac{AD}{DB} = \frac{3}{5}$ $AC = 5.6cm$ అయిన AE = (TET II -2016)
1) 2.1 cm 2) 2.3 cm
3) 16.8 cm 4) 13.4 cm

**సమాధానము :**
(1) 2.1 cm
$AD:DB = 3:5 \rightarrow AB:DB = 8.5$
$\frac{AD}{AB} = \frac{AE}{AC} \rightarrow \frac{3}{8} = \frac{AE}{5.6}$
$AE = \frac{3}{8} \times 5.6 = 2.1$

3. A,B,Cలు ఒక తలంలోని ఏవైనా మూడు బిందువులు అయిన ఈ క్రిందివానిలో సాధ్యం కానిది. (TET II -2016)
1) AB+BC=AC
2) AB+BC<AC
3) AB+BC<AC
4) AB+BC≥AC

**సమాధానము :**
(4) AB+BC≥AC

4. ఒక జత రేఖీయ కోణాల కోణ సమద్విఖండన రేఖల మధ్య ఏర్పడే కోణం (TET II -2016)
1) $70^0$ 2) $40^0$
3) $110^0$ 4) $90^0$

**సమాధానము :**
(4) కోణం = $90^0$

5. ఒక సమాంతర చతుర్భుజం ABCDలో A మరియు B కోణాలు సమద్విఖండన రేఖలు P వద్ద ఖండించుకొంటే కోణం $\angle APB =$
1) $90^0$ 2) $60^0$
3) $45^0$ 4) $30^0$

**సమాధానము :**
(1) $APB = 90$

6. ఒక త్రిభుజంలో ఉన్నతుల ఖండన బిందువు (TET II -2014)
1) గురుత్వ కేంద్రం 2) పరివృత్త కేంద్రం
3) లంబకేంద్రం 4) అంతరవృత్త కేంద్రం

**సమాధానము :**
(3) లంబకేంద్రం

7. 4 సెం.మీ వ్యాసార్థం గల వృత్తంలో AB ఒక జ్యా, ఆ జ్యా AB, కేంద్రం '0' వద్ద లంబకోణం చేసినట్లయితే త్రిభుజం AOB వైశాల్యం (చ.సెం.మీ.) (TET II -2014)
1) 112 2) 98
3) 198 4) 56

**సమాధానము :**
(2) 98
AOB వైశాల్యం
$= 1/2(OA \times OB)$
$= 1/2(14 \times 14) = 98$

డీఎస్సీ స్పెషల్

8. ఒక కోణం $180^0$ కంటే ఎక్కువ $360^0$ల కంటే తక్కువ ఉన్నట్లైతే ఆ కోణం (TET II -2016)
1. అల్పకోణం 2) అధికకోణం
3) పరావర్తన కోణం 4) సరళకోణం

**సమాధానము :**
(3) పరావర్తన కోణం

9. సమాంతర చతుర్భుజంలో ఎదుటి కోణాలు మధ్య భేదం
1) $100^0$ 2) $0^0$
3) $90^0$ 4) $180^0$


**సమాధానము :**
(2) $\angle A - \angle C = 0$

10. ఒక త్రిభుజం యొక్క చుట్టుకొలత 5Y+2Z మరియు రెండు భుజాలు 2Y+3Z మరియు Z-Yఅయిన మూడవ భుజం(TET II -2012)
1) 5Y-2Z 2) 4Y-2Z
3) 5Y+6Z 4) 5Y-6Z

**సమాధానము :**
(2) 4Y-2Z
మూడవభుజం
$= (5Y + 2Z) - (2Y + 3Z + Z - Y)$
$= (5Y + 2Z) - (Y + 4Z)$
$= 5Y + 2Z - Y - 4Z$
$= 4Y - 2Z$

11. ABCD ఒక సమాంతర చతుర్భుజం అయితే $\angle A - \angle B =$ (TET II -2012)
1) $180^0$ 2) $360^0$
3) $90^0$ 4) $0^0$

**సమాధానము :**
(4) $0^0$
సమాంతర చతుర్భుజంలో ఎదుటి కోణాలు సమానం




కావున $\angle A = \angle C \rightarrow \angle A - \angle C = 0$

12. ఒక త్రిభుజం శీర్షాలలో ఏదేని ఒక దాని నుండి ఎదుటి భుజానికి గీయబడిన లంబం ఆ త్రిభుజం యొక్క (TET II -2011)
1) గురుత్వ కేంద్రం 2) మధ్యగతం
3) ఎత్తు 4) జ్యా

**సమాధానము :**
(3) ఎత్తు

13. ఒక సమద్విబాహు త్రిభుజంలో గీయగల సౌష్ఠవరేఖల సంఖ్య (TET I -2016)
1) 2 2) 1
3) 4 4) 3

**సమాధానము :**
(2) 1
సౌష్ఠవరేఖల సంఖ్య = 3

14. ఒక తలంలో మూడు లేదా అంతకన్నా ఎక్కువ సరళరేఖలు ఒకే బిందువు వద్ద ఖండించుకొనిన ఆ రేఖలు (TET I -2016)
1) ఖండన రేఖలు 2) మిళిత రేఖలు
3) సమాంతర రేఖలు 4) లంబ రేఖలు

**సమాధానము :**
(2) మిళిత రేఖలు

15. ఈ క్రిందివానిలో స్కేలు మరియు వృత్తలేఖిని మాత్రమే ఉపయోగించి నిర్మించలేని కోణం (TET I -2016)
1) $67\frac{1}{2}^0$ 2) $40^0$
3) $22\frac{1}{2}^0$ 4) $30^0$

**సమాధానము :**
(2) $40^0$

16. ఒక కోణం యొక్క పూరక కోణం దాని సంపూరక కోణంలో 25% వున్న ఆ కోణం కొలత (TET I -2016)
1) $90^0$ 2) $60^0$
3) $75^0$ 4) $45^0$

**సమాధానము :**
(2) $60^0$
ఒక కోణం $= x^0$
పూరక కోణం $= 90^0 - x$
సంపూరక కోణం $= 180^0 - x$
$90^0 - x = 25/100(180^0 - x)$
$4(90^0 - x) = 180^0 - x$
$360 - 4x = 180 - x$
$360 - 180 = -x + 4x$
$3x = 180$
$x = 60^0$

17. ఒక త్రిభుజంలో ఒక కోణం మిగిలిన రెండు విభిన్న కోణాల మొత్తానికి సమానం అయిన ఆ త్రిభుజం (TET I -2016)
1) సమబాహు త్రిభుజం
2) అధికకోణ త్రిభుజం
3) లంబకోణ త్రిభుజం
4) సమద్విబాహు త్రిభుజం

**సమాధానము :**
(3) లంబకోణ త్రిభుజం

18. ఒక త్రిభుజాకార అట్టముక్కను దాని పొడవును అక్షంగా చేసి తిప్పిన ఏర్పడు ఆకారం (TET I -2014)
1) శంఖువు 2) వృత్తం
3) గోళం 4) స్థూపం

**సమాధానము :**
(1) శంఖువు

19. ఒక చతురస్రమునకు గీయగల సౌష్ఠవ రేఖల సంఖ్య (TET I -2014)
1) 2 2) 1
3) 4 4) 3

**సమాధానము :**
(3) 4



బీవీ రమణ
డైరెక్టర్,
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్